# క్రీస్తే సర్వాధికారి

దేవుడు సర్వాధికారి, సర్వాంతర్యామి, సర్వము యెరిగిన దేవుడు

- GOD'S OMNIPOTENCE – ALL POWERFUL
- GOD IS OMNICIENT – ALL KNOWING
- GOD IS OMNIPOTENCE – HE IS EVERYWHERE

- దేవుడు పరలోకము నుంచి సమస్తమును ఏర్పరుస్తూ పరిపాలిస్తున్నాడు.
- దేవుడు సమతుల్యతను హద్దులను నియమించి ఏదియు దారి తప్పకుండా  పరిపాలిస్తున్నాడు.

ఉదా:

1. ఆయన సృష్టిపై సమతుల్యతను హద్దులను నియమించెను
2. ఆయన రాజ్యములపై సమతుల్యతను హద్దులను నియమించెను
3. ఆయన మనుష్యునిపై హద్దులను నియమించెను
4. ఆయన ఆత్మీయ ప్రపంచంకు హద్దులు నియమించెను

కీర్తనలు 66:7

ఆయన తన పరాక్రమమువలన నిత్యము ఏలుచున్నాడు? అన్యజనులమీద ఆయన తన దృష్టియుంచియున్నాడు. ద్రోహులు తమ్ముతాము హెచ్చించుకొన తగదు.(సెలా.)

కీర్తనలు 103:19

యెహోవా ఆకాశమందు తన సింహాసనమును స్థిర పరచియున్నాడు. ఆయన అన్నిటి మీద రాజ్యపరిపాలన చేయుచున్నాడు.

- ఈ వాక్యము దేవుడు సమస్తముపై అధికారము గలవాడని

ఆయన పరిపాలన సమస్తమును అదుపు తప్పకుండా ఉంచెనని ఎరుగుదము.

○ మనము ఎక్కడ , ఎలా , ఏమై ఉన్నామో ఆయనకు సమస్తము తెలుసు.

○ అయినను దేవుడు సమస్తములో మనము ఆయనకు ప్రార్థించవలెనని కోరుచున్నాడు.

○ శ్రమలలో , శోధనలలో మాత్రమే కాక సంతోషములోను ఆయనకు ప్రార్థన చేయవలెనని కోరుచున్నాడు.

దావీదు తన శ్రమలలో దేవుని ప్రార్థించెను

కీర్తనలు 18:3 — 6

3 కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱపెట్టగా ఆయన నా శత్రువులచేతిలోనుండి నన్ను రక్షించును.

4 మరణ పాశములు నన్ను చుట్టుకొనగను, భక్తిహీనులు వరద
పొర్లువలె నామీద పడి బెదరింపగను
5 పాతాళపు పాశములు నన్ను అరికట్టగను మరణపు ఉరులు నన్ను
ఆవరింపగను
6 నా శ్రమలో నేను యెహోవాకు మొఱ్ఱపెట్టితిని నా దేవునికి
ప్రార్థన చేసితిని ఆయన తన ఆలయములో ఆలకించి
నా ప్రార్థన నంగీకరించెను నా మొఱ్ఱ ఆయన సన్నిధిని చేరి
ఆయన చెవులజొచ్చెను.

## 1. దేవుడు సముద్రముకు పొలిమేరను ఏర్పరచినవాడు

కీర్త 8:29 - 30

జలములు తమ సరిహద్దులు మీరకుండునట్లు ఆయన సముద్రమునకు పొలిమేరను ఏర్పరచినప్పుడు భూమియొక్క పునాదులను నిర్ణయించినప్పుడు

Pro 8:30 నేను ఆయనయొద్ద ప్రధానశిల్పినై అనుదినము సంతో షించుచు నిత్యము ఆయన సన్నిధిని ఆనందించుచునుంటిని.

❖ ఆయన జలములకు హద్దులు నియమించిన వాడు.

❖ఆయన తుఫానును ఆధీనములో ఉంచును.

❖ఆయన వరదలను ఆధీనములో ఉంచును.

## ౨. దేవుడు రాజ్యములకు పొలిమేరలు నియమించెను

అపో 17:26 — 27

మరియు యావద్భూమిమీద కాపుర ముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందు రేమో యని,

27 తన్ను వెదకునిమిత్తము నిర్ణయకాలమును వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు.

○ ఆయన రాజ్యములకు సరిహద్దులు నియమించువాడు.

○ సమయములు నిర్ణయించువాడు.

## 3. దేవుడు రాజులను, న్యాయధిపతులను నియమించువాడు (మంచి మరియు చెడ్డ రాజులను)

సామెతలు 8:15 - 16

నావలన రాజులు ఏలుదురు అధికారులు న్యాయమునుబట్టి పాలన చేయుదురు.

16 నావలన అధిపతులును లోకములోని ఘనులైన న్యాయాధిపతులందరును ప్రభుత్వము చేయుదురు.

✓ ఫరో హృదయము దేవుని చేతిలో ఉండెను

✓ నెబుకద్నేజర్ దేవునిచే ఏర్పాటు చేయబడుట

దానియేలు 4:17

ఈ ఆజ్ఞ జాగరూకు లగు దేవదూతల ప్రకటన ననుసరించి

జరుగును, నిర్ణయ మైన పరిశుద్ధుల ప్రకటన ననుసరించి సంభవించును. మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైని అధికారియైయుండి, తానెవరికి అనుగ్రహింప నిచ్ఛయించునో వారి కనుగ్రహించుననియు, ఆ యా రాజ్యము పైన అత్యల్ప మనుష్యులను ఆయన నియమించుచున్నాడనియు మనుష్యులందరు తెలిసికొనునట్లు ఈలాగు జరుగును.

## 4 .దేవుడు సమస్తమును తనకొరకు సృజించెను అవును భక్తిహీనులను కూడా !

సామెతలు 16:4

యెహోవా ప్రతి వస్తువును దాని దాని పని నిమిత్తము కలుగజేసెను నాశన దినమునకు ఆయన భక్తిహీనులను కలుగజేసెను.

## దేవుడు అనుమతించునవి

- కుర్దిష్ క్రైస్తవులు

- క్రీస్తువిరోధి : - మూడున్నర సంవత్సరము అనుమతించుట
- వాడు తనంతట తానుగా పాతాళము నుంచి వచ్చుటకు తలపుచెవి క్రీస్తు యెద్ద వున్నది.
- ఎవరంటే వారు తమ ఇష్టాను సారముగ నరకము నుండి బయటకు రాలేరు.

## 5 . దేవుడు మానవుని పై హద్దులు వేసి వున్నాడు

౯౦౦ సం నుంచి ౮౦౦ సం.కు లేక ౭౦౦-600 సం.లకు ఆతర్వాత ౭౦ సం.ల నుంచి ౮౦ సం.లకు తగ్గించెను.

- మనిషి తన తెలివిని దుర్వినియోగ పరచుచుండెను

- దేవుడు మనిషిపై ఉంచు నియమాలను హద్దులను
  గుర్తించవలెను.

## 6.సృష్టి ఆయన కొరకు సృష్టించబడినది

కీర్త 94:9 - 12

చెవులను కలుగచేసినవాడు వినకుండునా? కంటిని
నిర్మించినవాడు కానకుండునా?

10 అన్యజనులను శిక్షించువాడు మనుష్యులకు తెలివి నేర్పువాడు
దండింపకమానునా?

11 నరుల ఆలోచనలు వ్యర్థములని యెహోవాకు తెలిసి యున్నది.

12 యెహోవా, నీవు శిక్షించువాడు నీ ధర్మశాస్త్రమును బట్టి నీవు
బోధించువాడు ధన్యుడు.

## 7.దేవుడు తనపై తిరుగుబాటు చేయువారిని చూచి నవ్వుకొనుచున్నాడు.

కీర్త ౨:౨- 4

మనము వారి కట్లు తెంపుదము రండివారి పాశములను

మనయొద్దనుండి పారవేయుదము రండి అని చెప్పుకొనుచు

3 భూరాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికినివిరోధముగా

నిలువబడుచున్నారుఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు.

4 ఆకాశమందు ఆసీనుడగువాడు నవ్వుచున్నాడుప్రభువు

వారినిచూచి అపహసించుచున్నాడు